

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 324 | పేజీలు - 08 | వెల - 05/- | శనివారం 21-11-2026



తాడిపత్రిలో ఉద్రిక్తత

: కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇల్లు, వాహనాలకు నిప్పు

-తాడిపత్రిలో మరోసారి భగ్గుమన్న వర్గ విభేదాలు

-జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులే దాడికి పాల్పడ్డారని వైసీపీ ఆరోపణ

-పరిస్థితి విషమించకుండా తాడిపత్రిలో భారీగా పోలీసుల మోహరింపు

మిగతాది 2లో



అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈరోజు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసంపై గుర్తుతెలియని వ్యక్తులు మూకుమ్మడిగా దాడికి తెగబడ్డారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల వేళ ఈ పరిణామం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పెద్దారెడ్డి నివాసానికి చేరుకున్న దుండగులు ఒక్కసారిగా రాళ్లు రువ్వడంతో



కాంగ్రెస్‌లో 81 మంది నూతన జాతీయ కార్యదర్శులు!

2029 ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రక్షాళన..

సామాజిక న్యాయానికి పెద్దపీట

ఏఐసీసీ నూతన కార్యదర్శుల జాబితా విడుదల.. 43 మంది కొత్త ముఖాలకు చోటు

రాహుల్ గాంధీ మార్క్ టీమ్.. యువత, బడుగు బలహీన వర్గాలకే అగ్రతాంబూలం

రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భారీ ప్రక్షాళన చేపట్టింది. వివిధ రాష్ట్రాలు, కీలక విభాగాల పర్యవేక్షణ కోసం మొత్తం 81 మంది నూతన జాతీయ కార్యదర్శులను



తెలంగాణలో బీజేపీ

అసలైన ఆట మొదలైంది: కిషన్ రెడ్డి

- రేవంత్ సీఎం అయ్యాకే బీజేపీ 8 ఎంపీలు గెలిచిందన్న కిషన్‌రెడ్డి
- ఇటీవల రెండు ఎమ్మెల్సీల్లోనూ బీజేపీ విజయం సాధించిందని వెల్లడి
- రాబోయే రెండు ఎమ్మెల్సీలపైనా కేంద్ర మంత్రి ధీమా
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శ

అర్నబ్, మురసు

తుపాన్లతో ఉద్యాన పంటలకు భారీ నష్టం

దెబ్బతిన్న తోటల పునరుద్ధరణకు రూ.96.33 కోట్ల అదనపు సాయం కోరిన ఏపీ సర్కార్

అర్నబ్ మురసు తుఫాన్ల ప్రభావంతో ఉద్యాన పంటలకు రూ.1,092 కోట్ల నష్టం

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం చంద్రబాబు లేఖ

రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లాల్లో నష్టపోయిన 71,576 మంది రైతులు

అరటి మిర్చి కొబ్బరి పంటల పునరుద్ధరణకు కేంద్ర పథకాల నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి



ఇటీవల సంభవించిన అర్నబ్, మురసు తుఫాన్ల ధాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన పంటలకు ఏకంగా రూ.1,092 కోట్ల మేర భారీ నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తీవ్రంగా నష్టపోయిన ఉద్యాన పంటల పునరుద్ధరణకు వివిధ కేంద్ర పథకాల కింద అదనంగా రూ.96.33 కోట్ల ఆర్థిక సాయం అందించాలని కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు.

ఈ ఏడాది అక్టోబర్ 28, నవంబర్ 2 తేదీల్లో వరుసగా విరుచుకుపడిన రెండు తుఫాన్ల వల్ల రాష్ట్రంలోని 18 జిల్లాల్లో తీవ్ర విధ్వంసం జరిగిందని చంద్రబాబు వివరించారు. మొత్తం 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని, దీనివల్ల 71,576 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ముఖ్యంగా అర్నబ్ తుఫాను ప్రభావంతో 215 మండలాల్లోని 23,211 హెక్టార్లలో తోటలు నాశనమయ్యాయని, ఇందులో ఒక్క అరటి పంటే 15,549 హెక్టార్లలో నేలమట్టమైందని తెలిపారు. అలాగే మురసు తుఫాను ప్రభావంతో 108 మండలాల్లోని 6,748 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని వెల్లడించారు.రైతులను ఆదుకునేందుకు కేంద్ర పథకాల ద్వారా తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి కోరారు. తీవ్రంగా నష్టపోయిన అరటి తోటల పునరుద్ధరణ కోసం 'మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్' స్కీమ్ కింద హెక్టారుకు రూ.44 వేల చొప్పున నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన' కింద ఎండుమిర్చి, కూరగాయల పంటల రైతులకు అండగా నిలవాలని కోరారు.

కోనసీమ, కాకినాడ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో మొవ్వ విరిగిన కొబ్బరి చెట్లకు

మిగతా 2లో

పులివెందులలో టెన్షన్..

ఎంపీ అవినాశ్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి

పులివెందుల నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఘర్షణ

బీటెక్ రవి వర్గీయులే దాడి చేశారని వైసీపీ ఆరోపణ

రాళ్లు, కర్రలతో పాటు పెట్రోల్ బాంబులు వాడినట్లు సమాచారం

నామినేషన్లు అడ్డుకుంటున్నారని వైసీపీ ఆరోపణల నేపథ్యంలో ఘటన



కడప జిల్లాలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఉద్రిక్తంగా మారింది. వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్

అత్యవసరంగా నిర్ణయం తీసుకోండి..

బంగ్లాదేశ్ పాస్‌పోర్ట్ కోసం షేక్ హసీనా దరఖాస్తు



పునర్విభజనలో జనాభాతో పాటు ఆర్థిక ప్రగతికి ప్రాధాన్యం

- పునర్విభజనలో జనాభాతో పాటు ఆర్థిక ప్రగతినీ పరిగణించాలి
- జనాభా ఆధారంగా సీట్ల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం
- 'తెలంగాణ రైజింగ్ 2047'తో రాష్ట్రాన్ని ఆర్థికంగా అగ్రగామిగా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్‌రెడ్డి
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్



హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి కూడా సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. కేవలం జనాభా ఆధారంగా 50 శాతం సీట్లను పెంచితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోయి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రాల జీడీపీ, జనాభా రెండింటినీ పరిగణనలోకి తీసుకుని నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించిన 'ది సదరన్ రైజింగ్ సమ్మిట్--2026' మీడియా కాంక్లేవ్‌లో ఆయన వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

పేదల అభ్యున్నతే నిజమైన అభివృద్ధి

దేశాభివృద్ధిలో గతంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన అభివృద్ధి నమూనాను సీఎం ప్రస్తావించారు. ప్రతి పేదవాడి అభ్యున్నతే నిజమైన అభివృద్ధి అని మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వసించారని గుర్తుచేశారు. నెహ్రూ విద్య, సాగునీటి రంగాలకు ప్రాధాన్యం ఇచ్చి అనేక విద్యాసంస్థలు, నీటిపారుదల ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని తెలిపారు.మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, సరళీకృత ఆర్థిక విధానాలను మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కొనసాగించిన తీరును సీఎం ప్రస్తావించారు. పేదల సంక్షేమం, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వాల అభివృద్ధి నమూనా అని పేర్కొన్నారు.

నీటి హక్కులపై రాజీ లేదు..

చుక్క నీటిని కూడా ఏపీకి వదులుకోం: మంత్రి ఉత్తమ్

- తెలంగాణ హక్కులను కాపాడతామని మంత్రి ఉత్తమ్ స్పష్టీకరణ
- నాగార్జునసాగర్ నుంచి 1.8 టీఎంసీల నీటి తరలింపుపై ఏపీ ప్రతిపాదన
- దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న మంత్రి
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో లాలూచీ పడి తెలంగాణకు అన్యాయం చేసిందని ఆరోపణ
- సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిందన్న విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారని విమర్శ
- రాబోయే వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ప్రజలకు హామీ

మిగతాది 2లో



వ్యక్తిగత విమర్శలకే రేవంత్ ప్రాధాన్యం: హరీశ్

- సిద్దిపేట సభలో సీఎం రేవంత్ వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యమిచ్చారన్న హరీశ్
- జనం లేక ఇతర జిల్లాల నుంచి తరలించినట్లు సీపీనే స్వయంగా చెప్పారని వెల్లడి
- కరవు నుంచి దృష్టి మళ్లించేందుకే సభలో సీఎం అసత్యాలు, దూషణలకు దిగారని ఆరోపణ
- దేవాదుల వద్ద మోటార్లు పూర్తిస్థాయిలో ఎందుకు నడపడం లేదని ప్రశ్న
- అబద్ధాల ప్రసంగాలు చేస్తున్నందుకు రేవంత్ ముక్కు నేలకు రాయాలని డిమాండ్



పునర్విభజనలో జనాభాతో పాటు ఆర్థిక ప్రగతికి ప్రాధాన్యం

తెలంగాణ రైజింగ్--2047

తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధిలో అగ్రగామిగా



నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలనే లక్ష్యంతో 'తెలంగాణ రైజింగ్--2047' విజన్‌ను రూపొందించినట్లు సీఎం తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా తెలంగాణకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్న తన దార్శనికతను వెల్లడించారు.

గడిచిన మూడేళ్లలో 65 శాతం కార్యక్రమాలను అమలు చేశామని, మిగిలిన వాటిని వచ్చే రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఆహ్వానించారు.

విద్యారంగంలో సంస్కరణలు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటైన విద్యను అందించడమే లక్ష్యంగా విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లోనే ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాల వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెరిగిందని వివరించారు.

పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్ కళాశాలలు దూరంగా ఉండటంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్న పరిస్థితిని అధిగమించేందుకు ఇంటర్మీడియట్ విద్యను స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉపాధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. పాతకాలపు కోర్సులకు స్వస్తి పలికి ఐటీఐలను ఆధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీలు) అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

ప్రపంచస్థాయి విద్యను తెలంగాణలో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు తెలంగాణలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయనున్నాయని వెల్లడించారు.

క్రీడలకు ప్రోత్సాహం

విద్యతో పాటు క్రీడారంగ అభివృద్ధికి, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని సీఎం తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇస్తోందని, ఇందులో 8 వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వెల్లడించారు.

ఇప్పటికే ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని తెలంగాణకు తీసుకువచ్చామని, పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డోను కూడా రాష్ట్రానికి ఆహ్వానించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మెస్సీ తన అభిమాన క్రీడాకారుడని, గతంలో అర్జెంటీనా దిగ్గజం డిగో మారడోనా కూడా తన అభిమాన ఆటగాడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

నీటి హక్కులపై రాజీ లేదు..

తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని, కృష్ణా, గోదావరి నదుల నుంచి ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోబోమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నీటి హక్కుల పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఏ త్యాగానికైనా సిద్ధమని తేల్చి చెప్పారు. హుజూర్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో, హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాగార్జున సాగర్ నుంచి 1.8 టీఎంసీల నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏకపక్ష ప్రతిపాదనపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) అధికారికంగా అభ్యంతరాలు తెలిపామని వెల్లడించారు. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా దేశ సరిహద్దుల్లో ఎంత పట్టుదలతో పనిచేశానో, రాష్ట్ర నీటి హక్కుల పరిరక్షణలోనూ అదే తెగువ చూపిస్తానని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణా బేసిన్ రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పదేళ్ల పాలనలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నుంచి 4,460 టీఎంసీలు తరలించుకుపోతుంటే బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఊరుకున్నారని, ఆ సమయంలో తెలంగాణ కేవలం 1993 టీఎంసీలు మాత్రమే వాడుకుందని తెలిపారు. తాము ఏపీ నేతలతో లాలూచీ పడేవాళ్లం కాదని, అందుకే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి వాడకం పెరిగిందని గణాంకాలతో వివరించారు.

సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఈ విషయాన్ని కేసీఆరే స్వయంగా అసెంబ్లీలో చెప్పారని గుర్తుచేశారు. ఆమె వల్లే తమ కుటుంబానికి పదవులు వచ్చాయన్న విషయాన్ని కేటీఆర్ మర్చిపోయి మాట్లాడుతున్నారని ఉత్తమ్ విమర్శించారు. రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూస్తామని, అర్హులందరికీ చేయూత పెన్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణలో బీజేపీ అసలైన ఆట మొదలైంది: కిషన్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. తెలంగాణ రాజకీయాల్లో ఇకపై భారతీయ జనతా పార్టీ అసలైన ఆట ప్రారంభమవుతుందని సంచలన ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం నిశ్చయమైన రాజకీయ మార్పును బలంగా ఆకాంక్షిస్తున్నారని, ఆ మార్పును నిజం చేసే సత్తా ఒక్క బీజేపీకి మాత్రమే ఉందని ధీమా వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను తిప్పికొడుతూ ఎన్నికల గణాంకాలను కిషన్ రెడ్డి ప్రస్తావించారు. "రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాతే రాష్ట్రంలో బీజేపీ ఏకంగా 8 లోక్‌సభ స్థానాలను దక్కించుకుంది. అంతేకాకుండా ఇటీవల జరిగిన రెండు శాసనమండలి (ఎమ్మెల్సీ) స్థానాల్లోనూ కాషాయ జెండానే రెపరెపలాడింది. త్వరలో జరగబోయే మరో రెండు ఎమ్మెల్సీ స్థానాలను సైతం బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయం" అని ఆయన కుండబద్దలు కొట్టారు.రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం గూడుకట్టుకుందని ఆయన ఆరోపించారు. ఆ రెండు పార్టీలను ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తున్నారని, రాబోయే రోజుల్లో వాటికి ఓటు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి, ప్రజా ఆకాంక్షల సాకారం నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కమలం వికసించడం తథ్యమని కిషన్ రెడ్డి తేల్చిచెప్పారు.

అర్నబ్, మురసు తుపాన్లతో ఉద్యాన పంటలకు భారీ నష్టం

హెక్టారుకు రూ.44 వేల చొప్పున నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన' కింద ఎండుమిర్చి, కూరగాయల పంటల రైతులకు అండగా నిలవాలని కోరారు.

కోనసీమ, కాకినాడ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో మొవ్వ విరిగిన కొబ్బరి



చెట్లకు 'కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు' ద్వారా ఆర్థిక సహకారం అందించాలని లేఖలో విన్నవించారు. రైతులకు దీర్ఘకాలిక నష్టాలను తగ్గించేందుకు ఈ సాయాన్ని త్వరితగతిన విడుదల చేయాలని చంద్రబాబు కోరారు.

ఏపీ జడ్పీ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం..

28 స్థానాల్లో ఏకంగా 27 కైవసం!

-టీడీపీకి 22 జడ్పీ చైర్మన్ స్థానాలు
-జనసేనకు 4, బీజేపీకి ఒక స్థానం
-వైసీపీకి దక్కిన ఏకైక అల్లూరి జిల్లా
-ఛైర్మన్, వైస్ ఛైర్మన్ వివరాలు ఈసీ ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో అధికార కూటమి విజయదుందుభి మోగించింది. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌ల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులకు జరిగిన పరోక్ష ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 28 జడ్పీ పీఠాల్లో ఒక్క అల్లూరి జిల్లా మినహా మిగిలిన 27 జిల్లాలను కూటమి తన ఖాతాలో వేసుకుని గ్రామీణ ప్రాంతాల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాల ప్రకారం, కూటమి భాగస్వామ్య పక్షాల్లో తెలుగుదేశం పార్టీ అత్యధికంగా 22 జడ్పీ ఛైర్మన్ పదవులను కైవసం చేసుకుంది. జనసేన పార్టీ 4 స్థానాలను, భారతీయ జనతా పార్టీ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్‌కే పరిమితమైంది. అల్లూరి జడ్పీ



ఛైర్‌పర్సన్‌గా వైసీపీ అభ్యర్థి వంతల శాంతి ఎన్నికయ్యారు. జిల్లాల వారీగా ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎంపిక ప్రక్రియ విజయవంతంగా ముగియడంతో పాటు, ఎన్నికైన వారి పేర్లు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల అధికారిక జాబితాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జిల్లా పరిషత్ పాలకవర్గాల ఎన్నికల ఘట్టం అధికారికంగా పూర్తయింది.

వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి పోలీసు కస్టడీ

ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న అప్పిరెడ్డి వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి న్యాయస్థానంలో ఎదురుదెబ్బ తగిలింది. ఆయనను మూడు రోజుల పాటు పోలీస్



కస్టడీకి అప్పగిస్తూ గుంటూరు న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు జిల్లా వెంగళాయపాలెంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సుల తరలింపు వ్యవహారంలో వివాదం చోటుచేసుకుంది. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు బ్యాలెట్ బాక్సును బలవంతంగా లాక్కున్నారనే ఆరోపణలతో నల్లపాడు పోలీసులు అప్పిరెడ్డిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంటున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా లేళ్ల అప్పిరెడ్డిని మరింత లోతుగా ప్రశ్నించాల్సి ఉందని పేర్కొంటూ నల్లపాడు పోలీసులు గుంటూరు కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, పోలీసుల విజ్ఞప్తికి ఆమోదం తెలుపుతూ 3 రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చింది. దీంతో నల్లపాడు పోలీసులు ఆయన్ను జైలు నుంచి కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. మరోవైపు, ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అప్పిరెడ్డి తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. బెయిల్ పిటిషన్‌పై నవంబర్ 25న తుది నిర్ణయం వెలువరించనున్నట్లు కోర్టు స్పష్టం చేసింది.

పులివెందులలో టెన్షన్..

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ ఉద్రిక్తంగా మారింది. వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి కాన్వాయ్‌పై ప్రత్యర్థులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనతో పులివెందుల నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళితే.. పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురంలోని అంకాలమ్మ గూడూరు వద్ద ఈ ఘటన జరిగింది. పంచాయతీ ఎన్నికల రెండో దశ నామినేషన్ల ప్రక్రియలో భాగంగా, తమ పార్టీ మద్దతిస్తున్న అభ్యర్థులను ఎంపీ అవినాశ్ రెడ్డి తన వాహనాల్లో నామినేషన్ కేంద్రాలకు తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో టీడీపీ నేత బీటెక్ రవి నేతృత్వంలోని వర్గీయులు కాన్వాయ్‌ను అడ్డుకుని రాళ్లు, కర్రలతో దాడి చేసినట్లు తెలుస్తోంది. కాన్వాయ్‌పై పెట్రోల్ బాంబులు కూడా విసిరినట్లు సమాచారం. ఈ దాడిలో కొన్ని వాహనాలు ధ్వంసమయ్యాయి. అయితే, ఎవరికీ గాయాలు కాలేదని ప్రాథమికంగా తెలిసింది. పంచాయతీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను అధికార కూటమి నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటోందని వైసీపీ కొంతకాలంగా ఆరోపిస్తోంది. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా, అభ్యర్థులకు భద్రత కల్పించాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. అయితే, కేవలం సర్పంచ్ అభ్యర్థులకే పోలీసులు భద్రత ఇస్తూ వార్డు సభ్యులను పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎంపీ అవినాశ్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి అభ్యర్థులను తరలిస్తుండగా ఈ దాడి జరగడం గమనార్హం.

కాంగ్రెస్‌లో 81 మంది నూతన జాతీయ కార్యదర్శులు

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షణ కోసం మొత్తం 81 మంది నూతన జాతీయ కార్యదర్శులను నియమిస్తూ ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ క్రమంలోనే గతంలో బాధ్యతలు నిర్వర్తించిన 25 మంది నాయకులను పదవుల నుంచి తప్పించి, సరికొత్తగా 43 మంది కొత్త ముఖాలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా 'సామాజిక న్యాయం' సూత్రానికి పెద్దపీట వేశారు. మొత్తం 81 మంది కార్యదర్శుల్లో దాదాపు మూడింట రెండు వంతుల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మరియు మైనార్టీ వర్గాలకు చెందినవారే ఉన్నారు. ఇందులో జనరల్ కేటగిరీ నుంచి 29 మంది, ఓబీసీ నుంచి 20, ఈబీసీ నుంచి 5, ఎస్సీల నుంచి 11, ఎస్టీల నుంచి 5, మైనార్టీల నుంచి 11 మందికి చోటు దక్కింది. మహిళా ప్రాతినిధ్యం కింద 12 మందికి (సుమారు 15 శాతం) బాధ్యతలు అప్పగించారు. ఈ నేతల సగటు వయస్సు 49 ఏళ్లు కాగా, మెజారిటీ నాయకులు 50 ఏళ్ల లోపు వారే కావడం విశేషం. ఈ ఎంపిక కోసం రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీలు దాదాపు 200 మంది నేతలను స్వయంగా ఇంటర్వ్యూ చేసి జాబితాను సిద్ధం చేశారు. మీడియా, కమ్యూనికేషన్స్ విభాగ కార్యదర్శులుగా డాక్టర్ వినీత్ పునియా, రుచిరా చతుర్వేదిలను కొనసాగించగా, కాంగ్రెస్ అధ్యక్షుడి కార్యాలయ కార్యదర్శులుగా ప్రణవ్ ఝా, గౌరవ్ పాంధీలు తమ బాధ్యతల్లో కొనసాగనున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే బాధ్యతను ఈ నూతన కార్యదర్శుల బృందానికి కాంగ్రెస్ నాయకత్వం అప్పగించింది.

అత్యవసరంగా నిర్ణయం తీసుకోండి..

(మొదటి పేజీ తరువాయి)

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కొత్త పాస్‌పోర్ట్, జాతీయ గుర్తింపు కార్డు (ఎన్ఐసీ) కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌కు ఆమె తరపు న్యాయవాది అధికారికంగా లేఖ రాశారు. మీడియా కథనాల ప్రకారం... లండన్‌కు చెందిన ప్రముఖ బారిస్టర్ స్టీవెన్ పౌల్స్ ద్వారా హసీనా ఈ దరఖాస్తును సమర్పించారు. నవంబర్ 9న పంపిన తొలి విజ్ఞప్తికి స్పందన రాకపోవడంతో, నవంబర్ 19న ఆయన మరోసారి హైకమిషన్‌కు ఫాలో-అప్ లేఖ పంపారు. హసీనా స్వయంగా సంతకం చేసిన అధికార పత్రాన్ని (ఆథరైజేషన్ లెటర్) కూడా జతచేస్తూ, అత్యవసరంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. 2024లో చెలరేగిన ప్రజా ఉద్యమం వల్ల భారత్‌కు వచ్చిన షేక్ హసీనా... డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వెళ్లాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రద్దయిన పత్రాల స్థానంలో కొత్త పాస్‌పోర్ట్, ఐడీ కార్డు కోసం ఆమె ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, హసీనా విజ్ఞప్తిని బంగ్లాదేశ్ ప్రభుత్వం తోసిపుచ్చింది. మానవతా వ్యతిరేక నేరాల కేసులో న్యాయస్థానం ఆమెకు మరణశిక్ష విధించిందని, పైకోర్టులో అప్పీల్ చేసుకునే గడువు కూడా ఇప్పటికే ముగిసిందని అధికారులు తెలిపారు. ఆమె ఒక దోషి అని, ఎలాంటి పరిస్థితుల్లోనూ కొత్త పాస్‌పోర్ట్ జారీ చేయబోమని బంగ్లాదేశ్ చీఫ్ ప్రాసిక్యూటర్ అమీనుల్ ఇస్లాం, న్యాయశాఖ మంత్రి స్పష్టం చేశారు. భారత్‌తో ఉన్న ద్వైపాక్షిక నేరస్థుల అప్పగింత ఒప్పందం ద్వారానే ఆమెను రప్పించి, చట్టపరంగా శిక్షను అమలు చేస్తామని బంగ్లాదేశ్ వర్గాలు పేర్కొన్నాయి.

వ్యక్తిగత విమర్శలకే రేవంత్ ప్రాధాన్యం: హరీశ్

(మొదటి పేజీ తరువాయి)

సిద్దిపేటలో నిర్వహించిన ఇందిరమ్మ జీవిత బీమా సభ అట్టర్ ప్లాప్ కావడంతో సీఎం తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అసలు సభకు వచ్చిన పథకం గురించి మాట్లాడకుండా తన ఎత్తు, కేటీఆర్ గడ్డం వంటి వ్యక్తిగత విషయాలపై విమర్శలు చేయడానికే రేవంత్ వచ్చారా? అని ప్రశ్నించారు. సొంత జిల్లాలో జనం రాకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి జనాన్ని తరలించిన విషయాన్ని అక్కడి పోలీస్ కమిషనరే స్వయంగా చెప్పారని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరవు పరిస్థితుల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే సభలో బూతులు, అబద్ధాలు పల్లెవేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటిని ఎత్తిపోసేందుకు పంపులు, మోటార్లు లేవంటూ సీఎం చెప్పడం పచ్చి మోసమని హరీశ్ ఆరోపించారు. అలాంటప్పుడు దేవాదుల దగ్గర మోటార్లను పూర్తిస్థాయిలో ఎందుకు నడపడం లేదని, శ్రీశైలం నుంచి కేటాయించిన నీటిని ఎందుకు తోడలేకపోతున్నారని నిలదీశారు. కృష్ణా నదిలో రాష్ట్రానికి రావాల్సిన 299 టీఎంసీలను సైతం ఉపయోగించుకోలేని అసమర్థ స్థితిలో ఈ పాలన ఉందని విమర్శించారు. ట్రిబ్యునల్ ముందు సమర్థంగా వాదనలు వినిపించడంలో సర్కారు ఘోరంగా విఫలమైందన్నారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని, సభలో మాట్లాడిన పచ్చి అబద్ధాలకు గానూ సీఎం ముక్కు నేలకు రాయాలని హరీశ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించే పనిలో పడి తెలంగాణ సాగునీటి హక్కులను తాకట్టు పెడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. కృష్ణా జలాల దోపిడీకి కాంగ్రెస్ సర్కారే ప్రత్యక్షంగా సహకరిస్తోందని మండిపడ్డారు.

తాడిపత్రిలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుతెలియని వ్యక్తులు మూకుమ్మడిగా దాడికి తెగబడ్డారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల వేళ ఈ



పరిణామం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పెద్దారెడ్డి నివాసానికి చేరుకున్న దుండగులు ఒక్కసారిగా రాళ్లు రువ్వడంతో పాటు పార్కింగ్‌లో ఉన్న వాహనాలకు నిప్పు పెట్టారు. పెట్రోల్ బాంబులు విసిరి విధ్వంసానికి పాల్పడినట్లు సమాచారం. ఈ దాడిలో ఇంటి కిటికీల అద్దాలు, ఫర్నిచర్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇంటి ఆవరణతో పాటు బయట నిలిపి ఉంచిన సుమారు 10 స్కార్పియో కార్లు, 20 ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లోని జనరేటర్‌ను కూడా నిప్పంటించడంతో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. మరోవైపు టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి అనుచరులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని వైసీపీ ఆరోపిస్తోంది. స్థానిక ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి సమీప గ్రామాల్లో పర్యటించి పార్టీ శ్రేణులను పరామర్శించిన కొద్దిసేపటికే ఈ ఘటన జరగడం గమనార్హం. పట్టణంలో పరిస్థితి చేజారకుండా పోలీసులు భారీగా మోహరించారు. తాడిపత్రిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

పశ్చిమ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

వలసల నివారణ, ఉపాధి కల్పనే ప్రధాన లక్ష్యం: జడ్పీ చైర్మన్ చూడి ఉలిగయ్య
విద్య, వ్యవసాయ, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేస్తామని వెల్లడి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లా పరిషత్ పరిధిలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రగతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని నూతన జిల్లా పరిషత్ చైర్మన్ చూడి ఉలిగయ్య స్పష్టం చేశారు. శుక్రవారం జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

వలసల నివారణే ధ్యేయం: పశ్చిమ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్య, వ్యవసాయ రంగాల బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తానని చైర్మన్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న వలసలను అరికట్టి, స్థానికంగానే ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. మంత్రాలయం నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా అక్షరాస్యత పెంపుదలకు, రైతు సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

అందరి సమన్వయంతో ముందుకు: ముందుగా కౌతాళం జడ్పీటీసీ సభ్యుడిగా తనను ఆదరించి గెలిపించిన ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల సమన్వయంతో పనిచేస్తూ కర్నూలు జిల్లా పరిషత్‌ను ఆదర్శంగా నిలుపుతామని చూడి ఉలిగయ్య ధీమా వ్యక్తం చేశారు.

చంటి పిల్లాడికి తల్లిపాలు పత్తి పంటకు ట్యాంకర్లతో నీళ్లు

సాగు చేసిన పంటలను బతికించుకొని,దక్కించుకోవడానికి రైతుల పాట్లు

దొర్నిపాడు నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ కేసీలో నీటిని, వరుణ దేవుడిని నమ్ముకుని రైతులు జొన్న, పత్తి మినుము, శనగ ,పంటలు సాగు చేశారు, విత్తుకోవడానికి కురిసిన



వర్షం తప్ప విత్తినప్పటి నుండి వర్షం జాడలేదు వేసిన పంటలు ఎండాగాలికిఎక్కడఎండి పోతాయోననిరైతులు వేసిన పంటలను దక్కించుకోవడానికి వారు పడుతున్న పాట్లు అంతా ఇంత కాదని చెప్పవచ్చు, వరుణ దేవుడు కరుణించకపోవడమా పంటలు పండ క పోవా అనే ఆశతోలక్షలు పెట్టుబడి పెట్టి సాగుచేసినపత్తిపంటఎండిపోతుంటే చూడలేక చంటి పిల్లాడికి తల్లిపాలుఎలాపట్టిస్తారో పత్తిపంటనుకాపాడుకోవడానికిట్యాంకర్లతోనీటినిపోసుకుంటున్నారురైతన్నలు, ఒక్కొక్క ట్యాంకర్ కు సుమారు 2000 రూపాయలు పెట్టుబడి వస్తుందిఆవిధంగఎకరానికి40ట్యాంకర్లతోనీటినితీసుకుపోయిపత్తి పంటకు పోసుకుంటూ పంటను కాపాడుకుంటున్నారు, రైతులు ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూ అష్ట కష్టాలు పడుతుంటే రాజకీయ నాయకులు రైతుల వైపు కన్నెత్తి కూడా చూడకుండా ముఖం చాటేస్తూప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో నిమగ్నమయ్యారు ఇద్దరు మంత్రులు ఎమ్మెల్యేలు ఉండి కూడా రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు కుందుకు తెలుగు గంగ,ఎస్సార్ బీసీ,లకు వచ్చిన నీళ్లు కేసికి వచ్చి ఉంటే కొంతమేరకైనాపంటభూములను నీటితోతడుపుకొనిరైతులుపంటపండించుకునేవారంఅంటున్నారు రైతన్నలు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ,అధికారులు రాజకీయ నాయకులు స్పందించి రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 20: బండి ఆత్మకూరులో గ్రంథాలయ



వారోత్సవాలు శుక్రవారం నాటితో ముగిశాయి. 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈనెల 14 నుండి బాలల దినోత్సవం కార్యక్రమంతో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులకు నివాళులు అర్పించారు. వ్యాసరచన చిత్రలేఖనము వకృత్వపు పోటీలను నిర్వహించారు. శుక్రవారం నాడు పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేసేందుకుగాను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశాన్ని నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు సుస్మిత బహుమతులను అందజేశారు. వారోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న అధికారులకు బోధినేతర సిబ్బందికి గ్రంథాలయ అధికారి రవిరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

రూ. 3.5 లక్షల విలువైన సెంట్రింగ్ షీట్ల చోరీ కేసు ఛేదన.. ఐదుగురు నిందితుల అరెస్ట్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద సెంట్రింగ్ షీట్లను చోరీ చేస్తున్న ఐదుగురు యువకుల ముఠాను కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి సుమారు రూ. 3.5 లక్షల విలువైన 320 సెంట్రింగ్ షీట్లతో పాటు, చోరీకి ఉపయోగించిన ఎలక్ట్రిక్ ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నాలుగో పట్టణ సిఐ విక్రమసింహ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

అసలేం జరిగిందంటే..కర్నూలు పట్టణంలోని వీకర్ సెక్షన్ కాలనీలో బిల్డర్ మోహన్ ఒక ఇంటిని నిర్మిస్తున్నారు. స్లాబ్ పనుల కోసం అక్కడ నిల్వ ఉంచిన సుమారు 320 సెంట్రింగ్ షీట్లు గత వారం చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నాలుగో పట్టణ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఘటనా స్థలం పరిసరాల్లోని సీసీటీవీ (జజుఎ) ఫుటేజీలను పరిశీలించగా, ముగ్గురు యువకులు ఒక ఎలక్ట్రిక్ ఆటోలో షీట్లను తరలిస్తున్నట్లు గుర్తించారు.

జల్సాల కోసమే చోరీలు..

సాంకేతిక ఆధారాలతో ఆటోను ట్రాక్ చేస్తూ దర్యాప్తు చేపట్టిన పోలీసులకు అసలు నిందితులు చిక్కారు. ఈ చోరీలో కర్నూలు నగరానికి చెందిన మహమ్మద్ (21), కాజా (28), రఫీ (27), పఠాన్ రిహాన్ అలీ ఖాన్ (19), షేక్ షాహిద్ (20) ల ప్రమేయం ఉన్నట్లు తేలింది. వీరందరూ తమ జల్సాలకు డబ్బులు సరిపోక ఈ దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో అంగీకరించారు.

సొత్తు రికవరీ.. సస్పెక్ట్ షీట్ల నమోదు

నిందితులు దొంగిలించిన సెంట్రింగ్ షీట్లను కోడుమూరు రోడ్డులోని గుజిరీ (స్క్రాప్) షాపులలో విక్రయించినట్లు పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు ఆయా షాపుల నుంచి మొత్తం 320 సెంట్రింగ్ షీట్లను రికవరీ చేయడంతో పాటు, నేరానికి ఉపయోగించిన ఎలక్ట్రిక్ ఆటోను సీజ్ చేశారు. అరెస్టయిన ఐదుగురు నిందితులపై 'సస్పెక్ట్ షీట్లు' (రాబంజూవష్ రాష్ట్రవవ్ం) ఓపెన్ చేసి, భవిష్యత్తులో వీరి కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతామని సిఐ విక్రమసింహ స్పష్టం చేశారు.

నంద్యాల జిల్లా పరిషత్ నూతన చైర్‌పర్సన్‌గా షేక్ బుర్హానుద్దీన్ ఏకగ్రీవ ఎన్నిక, వైస్ చైర్‌పర్సన్‌గా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.

నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌తో పాటు జడ్పీటీసీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.









పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బనగానపల్లె జడ్పీటీసీ సభ్యులు షేక్ బుర్హానుద్దీన్ జిల్లా పరిషత్ నూతన చైర్‌పర్సన్‌గా, సిరివెళ్ల జడ్పీటీసీ సభ్యులు కాటంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి వైస్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ షేక్ బుర్హానుద్దీన్, వైస్ చైర్‌పర్సన్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డితో పాటు నూతన జిల్లా పరిషత్ పాలకవర్గ సభ్యులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు మంత్రులు, జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

జడ్పీ పీఠంపై చూడి ఉలిగయ్య..

వైస్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ సాధికా షేక్

-కర్నూలు జిల్లా పరిషత్ ఎన్నికల ప్రక్రియ ఏకగ్రీవం
ప్రమాణ స్వీకారం చేయించి, ధృవపత్రాలు అందజేసిన కలెక్టర్ డా. ఏ. సిరి
హాజరైన ఎంపీ, పలువురు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా పరిషత్ నూతన పాలకవర్గం కొలువుదీరింది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా కౌతాళం జడ్పీటీసీ సభ్యుడు చూడి ఉలిగయ్య, వైస్ చైర్‌పర్సన్‌గా దేవనకొండ జడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ సాధికా షేక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధ్యక్షతన ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఎన్నికల ప్రక్రియ సాగిందిలా..

సమావేశం ప్రారంభంలో ముందుగా నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీ సభ్యులందరితో కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రభుత్వం జడ్పీ చైర్‌పర్సన్ పదవిని బీసీ జనరల్‌కు కేటాయించిన నేపథ్యంలో నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు.

చైర్‌పర్సన్ ఎన్నిక: పత్తికొండ జడ్పీటీసీ సభ్యుడు కె. సాంబశివారెడ్డి, కౌతాళం జడ్పీటీసీ చూడి ఉలిగయ్య పేరును చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా, కోసిగి జడ్పీటీసీ జి. జ్ఞానేశ్వర్ బలపరిచారు. మరో నామినేషన్ దాఖలు కాకపోవడంతో ఉలిగయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటించారు.

వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక: దేవనకొండ జడ్పీటీసీ డాక్టర్ సాధికా షేక్ అభ్యర్థిత్వాన్ని గూడూరు జడ్పీటీసీ జక్కేపోగు నయోమి ప్రతిపాదించగా, గోనెగండ్ల జడ్పీటీసీ బోయ తిరుపతయ్య బలపరిచారు. ఈ పదవికి కూడా ఒక్కరే బరిలో ఉండటంతో సాధికా షేక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు.





ప్రమాణ స్వీకారం, అభినందనల వెల్లువ:

ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్‌పర్సన్ చూడి ఉలిగయ్య, వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ సాధికా షేక్‌లతో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ప్రమాణ స్వీకారం చేయించి, ఎన్నిక ధృవపత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు కేఈ శ్యామ్ బాబు (పత్తికొండ), డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు), డాక్టర్ పార్థసారథి (ఆదోని), బొగ్గుల దస్తగిరి (కోడుమూరు), జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

నాకు ప్రాణహాని ఉంది.. పోలీసు రక్షణ కల్పించండి!

-హైకోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..
కలెక్టర్‌కు నందనపల్లె స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి షేక్ అబ్దుల్ మజీద్ వినతి
ఈ నెల 22న నామినేషన్ దాఖలుకు పటిష్ట బందోబస్తు కోరిన అభ్యర్థి
న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు పూర్తి రక్షణ కల్పిస్తామని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి హామీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో స్థానిక సంస్థల ఎన్నికల వేళ పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. ప్రత్యర్థుల బెదిరింపులు, అడ్డంకుల నేపథ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల బరిలో నిలిచేందుకు ఏకంగా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కర్నూలు జిల్లా, నందనపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిలిటరీ కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ మజీద్, తనకు తక్షణమే పోలీసు రక్షణ కల్పించాలని కోరుతూ గురువారం (నవంబర్ 20) జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

హైకోర్టు ఆదేశాలతో కలెక్టర్ స్పందన:
ఎన్నికల బరిలో నిలవకుండా తనను అడ్డుకునే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని భావించిన షేక్ అబ్దుల్ మజీద్, ముందస్తుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, అభ్యర్థికి తగిన పోలీసు రక్షణ కల్పించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వుల ప్రతులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని కలిసిన మజీద్, తన పరిస్థితిని వివరించారు.



22న నామినేషన్.. కట్టుదిట్టమైన బందోబస్తుకు విజ్ఞప్తి:
ఈ నెల 22వ తేదీన తాను సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మజీద్ తెలిపారు. నామినేషన్ కేంద్రానికి వెళ్లే సమయంలో గానీ, ప్రక్రియ పూర్తయ్యే వరకు గానీ అసాంఘిక శక్తుల నుంచి ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

ఎస్పీకి కలెక్టర్ ఆదేశాలు:
హైకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సానుకూలంగా స్పందించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా పోటీ చేసే హక్కు ఉందని, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా పూర్తిస్థాయి పోలీసు రక్షణ కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు అభ్యర్థి షేక్ అబ్దుల్ మజీద్ వెల్లడించారు. ఎఅస్వష్ట జశీబతీ ఆదేశాల నేపథ్యంలో నందనపల్లె నామినేషన్ ప్రక్రియపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

నా గ్రామ అభివృద్ధి నా లక్ష్యం,,,,,

సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సారాయి ఈరన్న,,,,,,

నందవరం పల్లె వెలుగు నవంబర్ 20



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో
కనకవీడు గ్రామంలోని గ్రామ సచివాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థి సారాయి ఈరన్న నామినేషన్ వేయడం జరిగింది రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు ఇన్చార్జి రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం కే,ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి ఆదేశాల మేరకు నా గ్రామ ప్రజలు నా మీద నమ్మకం ఉంచి నా పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇచ్చారు వైయస్సార్సీపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన సారాయి ఈరన్న మాట్లాడుతూ ప్రజలు నన్ను గెలిపిస్తే గ్రామంలో నీటి సమస్య రోడ్ల సమస్య గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని గ్రామ స్వరాజ్యం చేస్తానని నా వంతు కృషి చేస్తానని నేను ప్రజలకు హామీ ఇస్తున్నాను అదేవిధంగా గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన ప్రజలకు ఎల్లవేళలా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్నాని నేను మనసారా తెలియజేస్తున్నాను నన్ను సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ప్రజలు నా వార్డు మెంబర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చేతులెత్తి నమస్కరిస్తున్నాను ఈ కార్యక్రమంలో వైయస్సార్ యువ నాయకులు పెద్ద ఈరన్న, చంద్రబాబు నాయుడు, మాజీ సర్పంచ్ లు ,ఎంపీటీసీలు స్వామిదాసు, తిక్కన్న, చిన్నయ్య ,కెర బీచ్పల్లి ,కిషోర్, పవన్, రామనాయుడు , నరసింహులు, బాలకృష్ణ అడవి రాముడు, నల్లారెడ్డి, వెంకట్ రాముడు, ఆనందు , సారాయి నరసింహులు ,బొబ్బిలి పులి, సోమన్న ,చిన్న ముని, సుందరాజు, పాల్ రాజ్, ముక్కరన్న ,విజయ్, జయ ప్రభు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ఆదోని ప్రాంతానికి జడ్పీ పదవులు దక్కడం..
ఆదోని జిల్లా డిమాండ్ ఫలితమే.

బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించడం సీఎం చంద్రబాబు విప్లవాత్మక నిర్ణయం.
ఆదోని మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని దళితులకు కేటాయించాలి: నూర్ అహ్మద్.

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా పరిషత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించారనడానికి జడ్పీ పదవుల కేటాయింపే నిదర్శనమని పేర్కొన్నారు. శుక్రవారం ఆదోనిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను ఆదోని ఏరియాకు చెందిన నాయకులకు కేటాయించడాన్ని ఆదోని జిల్లా సమితి స్వాగతిస్తోందన్నారు. ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం గుర్తించి, ఈ ప్రాంతానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించడం సంతోషకరమన్నారు.



వెనుకబడిన బీసీ, మైనారిటీ వర్గాలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించే దిశగా బీసీ నాయకుడు ఉలిగయ్యను జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి, మైనారిటీ వర్గానికి చెందిన డాక్టర్ షేక్ సాధికాను వైస్ చైర్మన్ పదవికి ఎంపిక చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయమని నూర్ అహ్మద్ కొనియాడారు.

ఇదే తరహాలో ఆదోని పురపాలక సంఘం వైస్ చైర్మన్ పదవిని దళితులకు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ఆదోని జిల్లా సమితి తరఫున మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై తమ పరిచయాల ద్వారా కూడా ప్రత్యేకంగా సిఫార్సు చేస్తున్నామని నూర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదోని ప్రాంతంలోని అన్ని వర్గాలకు రాజకీయ, పరిపాలనా అవకాశాలు కల్పించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన 50వ వార్డు కౌన్సిలర్ తాతిరెడ్డి రేణుక రెడ్డి

నంద్యాల నవంబర్ 20 నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని నంద్యాల టౌన్ 50 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ తాతిరెడ్డి రేణుక రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు పుష్పగుచ్ఛం అందించి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 50వ వార్డులోని ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధి పనుల గురించి మంత్రి ఫరూక్ గారి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జయరామ్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాళికమ్మ దేవాలయంలో ఘనంగా అమ్మవారికి పూజలు

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20 . (పల్లె వెలుగు):నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో



వెలసిన కాళికమ్మ దేవాలయంలో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించినట్లు దేవాలయం కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ కాళికమ్మ దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని శుక్రవారం పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద్ వితరణ చేసామన్నారు. ఆలయ ఈవో లక్ష్మీనారాయణ , చైర్మన్ వసుంధర దేవి , ధర్మకర్తల సహాకారలతో ఘనంగా పూజలు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం భక్తులు భారీగా పాల్గొని కాళికమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు..

జిల్లా వైస్ చైర్మన్ ను కలిసిన దొర్నిపాడు టిడిపి నాయకులు

దొర్నిపాడు నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లాకు నూతన వైస్ చైర్మన్ గా



ఎన్నికైన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని దొర్నిపాడు మండల టిడిపి నాయకులు సిద్ధి సత్యంమాజీసర్పంచ్లుసిద్ధినారాయణ, పాదంశేను,హుస్సేని మల్లికార్జున రఘురాముడు, సుబ్రహ్మణ్యం ఆయనను నంద్యాల జడ్పీ కార్యాలయం నందుకలిసిపూలమాలవేసిఅభినందనలుతెలియజేశారు,ఈ సందర్భంగా టిడిపినాయకులు మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి జిల్లా వైస్ చైర్మన్ గా ఎన్నికవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు ప్రభుత్వం నుండి వచ్చే జిల్లా పరిషత్ నిధులనుమా మండలానికి కూడా మంజూరు చేసి మా మండల అభివృద్ధికి సహకారం అందించాలని వారు ఆయనను కోరినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజా సేవే లక్ష్యంగా.. హోలగుంద
జడ్పీటీసీగా ఈడిగ గోవింద్ గౌడ్ ప్రమాణ స్వీకారం!





హోళగుంద పల్లె వెలుగు నవంబర్:20 ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన ఈడిగ గోవింద్ గౌడ్ హోలగుంద మండల జడ్పీటీసీ సభ్యుడిగా శుక్రవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన జిల్లా పరిషత్ చైర్మన్ ఉలిగయ్య, వైస్ చైర్మన్ డాక్టర్ షేక్ షాధిక్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యతగా ముందుకు సాగుతాననే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఒక బాధ్యత.. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన లక్ష్యం అన్న దిశగా గోవింద్ గౌడ్ అడుగులు వేస్తున్నారు.

సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన,,,,,

అవుకు లీలావతి,,,,,

నందవరం పల్లె వెలుగు నవంబర్ 20 నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలోని



సచివాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,టిడిపి మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ లతో కలసి ఆమె శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలే మమల్ని గెలిపిస్తాయని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి అలాగే మా గ్రామ సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని మమల్ని ఆదరించి ఒక్కసారి గెలిపించండి మీ రుణం తీర్చుకుంటామని గ్రామ ప్రజలను కోరారు.అలాగే 14 వార్డులకు కూడ సభ్యులు నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం నిర్మాణానికి రూ.1.50 లక్షల విరాళం,,,,,

– ధ్వజస్తంభం నిర్మాణానికి భారీ విరాళం అందించిన కోదండ రామిరెడ్డి...

-భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభం నిర్మాణం...

నందవరం పల్లె వెలుగు నవంబర్ 20 నందవరం మండల పరిధిలోని స్థానిక మాచాపురం



గ్రామంలో గడస్తంభ నిర్మాణానికి భారీ విరాళం అందించిన కోదండ రామిరెడ్డి మాచాపురం గ్రామంలో ధ్వజస్తంభం నిర్మాణానికి గోపాల్ రెడ్డి చిన్న కుమారుడు కోదండ రామిరెడ్డి భార్య సుజాత ధ్వజస్తంభం నిర్మాణానికిరూ.1,50,000 (లక్షా యాభై వేల రూపాయలు) విరాళంగా అందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల తనకున్న భక్తి, సేవాభావాన్ని చాటుకుంటూ గడస్తంభ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభం నిర్మించడం జరిగింది ఆడపడుచులకు సంప్రదాయంగా బట్టలు పెట్టడం జరిగింది.

నేడు చెక్ బౌన్స్ కేసులపై స్పెషల్ లోక్ అదాలత్

-ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 16 బెంచీల ఏర్పాటు

-కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా న్యాయమూర్తి పి. వాసు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల వ్యాప్తంగా శనివారం (నవంబర్ 21న) చెక్ బౌన్స్ కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన జిల్లా న్యాయమూర్తి (ఎఫ్.ఏ.సి) మరియు ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. వాసు, సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



కోర్టులలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసులతో పాటు ప్రీ-లిటిగేషన్ (కోర్టుకు రాకముందు దశలో ఉన్న) కేసులను కూడా రాజీ మార్గంలో త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలోని వివిధ కోర్టుల పరిధిలో కక్షిదారుల సౌకర్యార్థం మొత్తం 16 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. కక్షిదారులు, న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, శనివారం జరిగే స్పెషల్ లోక్ అదాలత్‌లో తమ కేసులను ఇరువర్గాల అంగీకారంతో రాజీ పూర్వకంగా పరిష్కరించుకుని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని జిల్లా జడ్జి పి. వాసు విజ్ఞప్తి చేశారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

బనగానపల్లె, నవంబర్ 20, పల్లెవెలుగు ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం



చేసుకోవాలని గ్రంథాలయ అధికారి మధు శేఖర్ పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని తెలుగు పేట ప్రాథమిక పాఠశాలలో 59వ జాతీయ గ్రంథాల వారోత్సవాల సందర్భంగా 7 వ రోజు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా సామర్థ్యం నైపుణ్యం నైపుణ్యత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు శ్రీదేవి, పుష్పలత గ్రంథాలయం సిబ్బంది అరుణ గీతామని పాల్గొన్నారు.

నేడు నామినేషన్ల ఉపసంహరణ

-తుదిజాబితా, గుర్తులు కేటాయించనున్న ఆర్ఓలు

దొర్నిపాడు నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్పంచ్ ,వార్డు లకునామినేషన్ వేసిన



అభ్యర్థులుఉపసంహరించుకోవడానికినేటితో ఉపసంహరణ ముగుస్తుందని ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు,సర్పంచ్ అభ్యర్థులకు కేటాయించనున్న గుర్తులు దొర్నిపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచి, వార్డు సభ్యులకు సంబంధించి శనివారం నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉన్నట్లు ఎంపీడీఓ సావిత్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 11గ్రామపంచాయతీలకు సంబంధించి 64 మంది అభ్యర్థులుసర్పించికి 108 వార్డులకు 228 మంది వార్డు సభ్యులు నామినేషన్లను దాఖలుచేసినట్లుతెలిపారు,అభ్యర్థి పేరులోని మొదటి అక్షరంతో అక్షరమాల వరుస క్రమం ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన గుర్తులను అభ్యర్థులకు కేటాయించి తుది జాబితాను ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

జడ్పీ నూతన చైర్మన్ షేక్ బుర్హానుద్దీన్ ను అభినందించిన మంత్రి బీసీ

బనగానపల్లె , నవంబర్ 20, పల్లెవెలుగు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర



రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జిల్లా పరిషత్ నూతన చైర్మన్ గా ఎన్నికైన షేక్ బుర్హానుద్దీన్ ను అభినందించారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నూతన జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బుర్హానుద్దీన్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని హత్తుకుని షేక్ బుర్హానుద్దీన్ భావోద్వేగానికి గురైయ్యారు.జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న షేక్ బుర్హానుద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న షేక్ బుర్హానుద్దీన్ జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం , సహకారంతో నంద్యాల జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా అభివృద్ధిలో జడ్పీ చైర్మన్‌గా కీలక పాత్ర పోషించాలన్నారు.
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నంద్యాల జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

టీడీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమి రెడ్డి అపర్ణ రెడ్డి నామినేషన్..

బనగానపల్లె, నవంబర్ 20, పల్లెవెలుగు



బనగానపల్లె మండలం పాతపాడు గ్రామానికి చెందిన టీడీపీ యువనాయకుడు సంగు శంకశ్వర రెడ్డి భార్య భూమి రెడ్డి అపర్ణ రెడ్డి శుక్రవారం టీడీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాతపాడు గ్రామ సర్పంచ్ గా అపర్ణ రెడ్డి నామినేషన్ వేశారు. ముందుగా నామినేషన్ వేసే ముందు అత్తమామలకు ఆశీర్వాదం తీసుకుని బయలుదేరి అనంతరం గ్రామంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థి అపర్ణ రెడ్డి మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,బీసీ ఇందిరా రెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి,బీసీ రాంనాథ్ రెడ్డి ఆసిస్సులతో గ్రామ ప్రజల సహకారంతో నాకు అవకాశం ఇస్తే పాతపాడు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ పరిధి లోని గ్రామాలకు మరింత అభివృద్ధి పనులు చేసే విధంగా కృషి చేస్తాను.ఎన్నికల వరకు మాత్రమే అధికార ప్రతిపక్షపార్టీల ఎన్నికలు ముగిసిన తర్వాత అందరూ కలిసి అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని తెలియజేశారు. ఐదు సంవత్సరాల తర్వాత కూడా కూటమిని ప్రజలు ఆశీర్వదించే విధంగా అభివృద్ధి చేయాలని గుర్తు చేశారు.అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. రాజకీయ లకు ల అతితంగా అన్ని గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, చిన్న స్వామి, రామశేఖర్, ప్రసన్న కుమార్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, తిరుమలయ్య, షేక్షవలి, బాలకృష్ణ, సురేశ్,నాగేంద్ర, గోపాల్, వెంకటేష్, వెంకట రెడ్డి, చలపతి రెడ్డి మరియు భారీ గా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన

ఓటర్లకు మరో అవకాశం.

-ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కుకు దూరం కాకూడదు.

-నవంబర్ 30వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి.

-డిసెంబర్ 22న ప్రచురించనున్న తుది ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు.

-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి సమర్పించని కారణంగా 2026 జూలై 31న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు చోటు చేసుకోని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి సమర్పించని ఓటర్లను ఆబ్సెంట్ (గైర్హాజరు), షిఫ్టెడ్ (చిరునామా మారినవారు), డెడ్ (మరణించినవారు), డూప్లికేట్ (ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైనవారు)గా గుర్తించి ఏ ఎస్ డి డి జాబితాలో చేర్చినట్లు తెలిపారు. అయితే, నివాస చిరునామాల్లో అందుబాటులో ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లు తమ పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సమర్పణకు ప్రత్యేక ఏర్పాట్లు

ఏ ఎస్ డి డి జాబితాలో ఉన్న ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి ముద్రించి, సంప్రదింపు వివరాలు అందుబాటులో ఉన్న చోట బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) ద్వారా నేరుగా లేదా వాట్సాప్, ఈ-మెయిల్, ఎస్ఎంఎస్ వంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ ప్రస్తుత ఈ పి ఐ సి నంబర్ ఆధారంగా భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈ సి ఐ నెట్ యాప్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చన్నారు.

నివాసం మారని ఓటర్లు సమర్పించాల్సిన పత్రాలు

తమ నివాస చిరునామాలో ఎలాంటి మార్పు లేని ఓటర్లు సక్రమంగా పూరించిన ఎన్యూమరేషన్ ఫారం (అనుబంధం-ఏ)తో పాటు స్టేట్‌మెంట్ (అనుబంధం-బి)ను సంబంధిత ఎన్నికల నమోదు అధికారి (ఈ ఆర్ ఓ), సహాయ ఎన్నికల నమోదు అధికారి (ఏ ఈ ఆర్ ఓ) లేదా బూత్ స్థాయి అధికారి (బి ఎల్ ఓ)కు స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా భౌతికంగా సమర్పించవచ్చని తెలిపారు.



అదేవిధంగా ఈ-సైన్ సదుపాయాన్ని వినియోగించి ఈ సి ఐ నెట్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చన్నారు.

రాష్ట్రంలోనే నివాసం మారిన ఓటర్లకు ప్రత్యేక విధానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి నివాసం మార్చుకున్న ఓటర్లు ఫారం-8 సమర్పించాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అటువంటి ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారం (అనుబంధం-ఏ), స్టేట్‌మెంట్ (అనుబంధం-సి)తో పాటు చెల్లుబాటు అయ్యే చిరునామా ధ్రువీకరణ పత్రాన్ని తమ కొత్త అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఈ ఆర్ ఓ/ఏ ఈ ఆర్ ఓ కు సమర్పించాలని సూచించారు.

నవంబర్ 30 వరకు ఫారాల స్వీకరణ - డిసెంబర్ 22న తుది జాబితా

ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను 2026 నవంబర్ 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు సమర్పించిన ఫారాలను పరిశీలించి ఆమోదించిన అనంతరం ఓటర్ల అసలు ఈపిఐసి నంబర్లలో ఎలాంటి మార్పు లేకుండా 2026 డిసెంబర్ 22న ప్రచురించనున్న తుది ఓటర్ల జాబితాలో వారి పేర్లను నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ఫారం-6 సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సందర్భంగా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఇప్పటికే ఫారం-6 సమర్పించిన వారు తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ ఎస్ డి డి జాబితాలో ఉన్న ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు సంబంధించి మరింత సమాచారం లేదా సందేహాల నివృత్తి కోసం భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్, యాప్‌లో అందుబాటులో ఉన్న ' బుక్ ఏ కాల్ విత్ బి ఎ ల్ ఓ' సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో ఎన్నికల సంఘం అందించిన ఈ అవకాశాన్ని అర్హులైన ఓటర్లందరూ సద్వినియోగం చేసుకుని, నిర్ణీత గడువులోగా తమ ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

జిల్లా అభివృద్ధికి సమష్టి కృషి చేస్తాం

- నూతన జిల్లా పరిషత్ చైర్మన్ షేక్ బుర్హానుద్దీన్.జిల్లా అభివృద్ధికి సమష్టి కృషి చేస్తాం

--ప్రజాప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత.

-నంద్యాల జిల్లా పరిషత్ నూతన చైర్మన్‌గా షేక్ బుర్హానుద్దీన్, వైస్ చైర్మన్‌గా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో బనగానపల్లె జడ్పీటీసీ సభ్యులు షేక్ బుర్హానుద్దీన్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా, సిరివెళ్ల జడ్పీటీసీ సభ్యులు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.



ఈ సందర్భంగా నూతన జిల్లా పరిషత్ చైర్మన్ షేక్ బుర్హానుద్దీన్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా పరిషత్ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కూటమి ప్రభుత్వ నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, జడ్పీటీసీ సభ్యులందరితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, వారి సూచనలు, సలహాలు తీసుకుని సమన్వయంతో ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తానన్నారు. అందరి సహకారంతో జిల్లా పరిషత్ పరిధిలోని ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

నూతన వైస్ చైర్మన్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యేందుకు సహకరించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల సహకారంతో ప్రజాప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ నంద్యాల జిల్లా సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనను సిరివెళ్ల మండల జడ్పీటీసీ సభ్యుడిగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన సిరివెళ్ల మండలంలోని గ్రామాల ప్రజలకు, మండల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పోరుమామిళ్లలో కళ్యాణి ఫిజియో కేర్ క్లినిక్ ప్రారంభం క్లినిక్‌ను

ప్రారంభించిన చిత్తా సునంద రెడ్డి..

హాజరైన మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

పోరుమామిళ్ల, నవంబర్ 20 (పల్లె వెలుగు):వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ సమీపంలో ఉన్న ఆర్‌సీఎం కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణి ఫిజియో కేర్ క్లినిక్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏపీ వుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి సతీమణి చిత్తా సునంద రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి క్లినిక్‌ను ప్రారంభించి ప్రజలకు ఫిజియోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు.





అనంతరం మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి క్లినిక్‌ను సందర్శించి, ఫిజియోథెరపీ సేవలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు.డాక్టర్ ఎన్. నిఖిల్ కళ్యాణ్ కుమార్ (బీపీటీ, బీపీఈడీ), ఫిజియోథెరపిస్ట్ ఆధ్వర్యంలో ఈ క్లినిక్‌లో వివిధ రకాల ఫిజియోథెరపీ చికిత్సలను అందించనున్నారు. శరీర నొప్పులను తగ్గించడం, కదలికలను మెరుగుపరచడం, కండరాల బలాన్ని పెంచడం, గాయాల నుంచి కోలుకోవడం, శస్త్రచికిత్స అనంతరం పునరావాసం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి.

మెడ నొప్పి, భుజం నొప్పి, నడుము నొప్పి, మోకాళ్ల నొప్పులు, మోచేయి నొప్పి, చేతులు, మణికట్టు సమస్యలు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్, క్రీడా గాయాలు, పక్షవాతం అనంతర పునరావాసం, శరీర భంగిమలో లోపాలు వంటి సమస్యలకు చికిత్స అందించనున్నారు.వ్యాయామ చికిత్స, ఎలక్ట్రోథెరపీ (టీఈఎన్ఎస్, ఐఎఫ్‌టీ, అల్ట్రాసౌండ్), మాన్యువల్ థెరపీ, అవసరమైనప్పుడు డ్రై నీడ్లింగ్, కైనిసియో టేపింగ్, హాట్ అండ్ కోల్డ్ థెరపీ వంటి ఆధునిక చికిత్సా విధానాలను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. నొప్పులు, కదలికల సమస్యలతో బాధపడేవారు ముందస్తు అపాయింట్‌మెంట్ కోసం 7842703717 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కేంద్రం.

702 దరఖాస్తుల్లో 311 ఆమోదం. పెండింగ్ సమస్యల పరిష్కారానికి హెల్ప్‌డెస్క్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో బనగానపల్లె జడ్పీటీసీ సభ్యులు షేక్ బుర్హానుద్దీన్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా, సిరివెళ్ల జడ్పీటీసీ సభ్యులు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.



ఈ సందర్భంగా నూతన జిల్లా పరిషత్ చైర్మన్ షేక్ బుర్హానుద్దీన్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా పరిషత్ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కూటమి ప్రభుత్వ నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, జడ్పీటీసీ సభ్యులందరితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, వారి సూచనలు, సలహాలు తీసుకుని సమన్వయంతో ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తానన్నారు. అందరి సహకారంతో జిల్లా పరిషత్ పరిధిలోని ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

నూతన వైస్ చైర్మన్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యేందుకు సహకరించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల సహకారంతో ప్రజాప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ నంద్యాల జిల్లా సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనను సిరివెళ్ల మండల జడ్పీటీసీ సభ్యుడిగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన సిరివెళ్ల మండలంలోని గ్రామాల ప్రజలకు, మండల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ క్రమబద్ధీకరణ) దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులకు ఎదురవుతున్న సమస్యలు, దరఖాస్తుల్లో లోటుపాట్లు, రుసుముల చెల్లింపులు, అవసరమైన పత్రాల సమర్పణకు సంబంధించి సత్వర మార్గదర్శకత్వం అందించేందుకు మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగం వద్ద ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 702 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు అందగా, ఇప్పటివరకు 311 దరఖాస్తులకు ఆమోదం లభించిందని, 40 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని తెలిపారు. మరో 37 దరఖాస్తులకు అవసరమైన పత్రాలు, వివరాల సమర్పణపై లోటుపాట్ల సమాచారం అందించగా, 108 దరఖాస్తులకు చెల్లించాల్సిన రుసుముల వివరాలు తెలియజేశామని వెల్లడించారు. అదనంగా 206 దరఖాస్తులు తదుపరి పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు.

రుసుముల చెల్లింపు పెండింగ్‌లో ఉన్న 108 మంది, లోటుపాట్ల సమాచారం అందుకున్న 37 మంది దరఖాస్తుదారులు తమ దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రత్యేక సహాయ కేంద్రం ద్వారా దరఖాస్తుల స్థితిగతులు, చెల్లించాల్సిన రుసుములు, అవసరమైన పత్రాలు, లోపాల సవరణ, ఆన్‌లైన్ చెల్లింపు విధానంపై పూర్తి మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు.

వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీల ద్వారా సంబంధిత దరఖాస్తుదారులను నేరుగా సంప్రదించి, పెండింగ్ అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు తమదరఖాస్తు నంబరు, సంబంధిత పత్రాలు, మొబైల్ ఫోన్‌తో మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగాన్ని సంప్రదించి సహాయ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలు పూర్తి చేసిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ బి. శేషన్న తెలిపారు.

ఎంపీ ల్యాండ్స్ నిధులపై ఢిల్లీలో ప్రత్యేక సమావేశం.

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు న్యూఢిల్లీ. న్యూఢిల్లీలోని భారత పార్లమెంట్ హౌస్ అనెక్స్ ఎక్స్‌టెన్షన్‌లో, కొడికున్నిల్ సురేష్ అధ్యక్షతన ఎంపీ ల్యాండ్స్ నిధులపై ప్రత్యేక సమావేశం జరిగినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం తెలిపారు. భారత పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీలాడ్స్) పార్లమెంటరీ కమిటీ సమావేశం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

వివాహ కార్యక్రమం నకు హాజరయి వధూవరులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 20,పల్లెవెలుగు అవుకు గ్రామం శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం నందు కునుకుంట్ల వెంకట రాముడు కుమార్తె వివాహానికి హాజరైన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమం లో కునుకుంట్ల రామన్న, సూర కిషోర్,వాయునంద గౌడ్,మెట్టుపల్లి రమణ,నారాయణ తదితరులు పాల్గొన్నారు

టీడీపీ నాయకుడు మృతి నివాళులు అర్పించిన బీసీ ఇందిరా రెడ్డి



బనగానపల్లె నవంబర్ 20,పల్లెవెలుగు అవుకు మండలం గుండ్ల సింగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమ్మడి ఆది హుస్సేన్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారనే విషయం తెలుసుకున్న బీసీ ఇందిరా రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం ఫ్రూట్స్ మరియు స్వీట్స్ పంపిణీ చేసిన 6వ వార్డు కౌన్సిలర్ పూల జరీన.

ఎఫ్ ఆర్ బి సి కాలనీలోని పరివర్తన లైఫ్ సెంటర్‌లోని పిల్లలతో తన సంతోషాన్ని పంచుకొని పిల్లలతో ఆత్మీయంగా గడిపి తన ఆనందాన్ని పంచుకున్నారు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ పూల జరీన తన కుమార్తె పుట్టినరోజు మరియు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం



సాధించిన సందర్భంగా 6వ వార్డు మరియు 3వ వార్డు నడిగడ్డ, 44 వార్డు చాంద్ బాడ కు చెందిన పారిశుద్ధ్య కార్మికులను గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ఫ్రూట్స్ మరియు స్వీట్స్ పంపిణీ చేశారు. ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరీముల్లా మాట్లాడుతూ ప్రతిరోజూ సూర్యోదయానికి ముందే విధులకు హాజరై వార్డులను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. చలి, వాన, ఎండలను సైతం లెక్కచేయకుండా తమ ఆరోగ్యాన్ని, ప్రాణాలను సైతం ప్రమాదంలో పెట్టి ప్రజల ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యం కోసం సేవలందిస్తున్న కార్మికులను గౌరవించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వారి సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ ఎస్ డి పి ఐ పార్టీ నాయకులు షేక్షావలి, సుల్తాన్, వి. హనీఫ్, 6 వార్డు పారిశుద్ధ్య కార్మికుల మేస్త్రి రమణ, 44 వార్డు చాంద్ బాడ శానిటేషన్ సెక్రటరీ నాగేంద్ర , మేస్త్రి నాసిర్ , 6వ వార్డు మరియు 3వ వార్డు, 44 వార్డు చెందిన పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పల్లకిసేవ



బనగానపల్లె, నవంబర్ 20,పల్లెవెలుగు మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్

గా అబ్దుల్ పైజ్ నామినేషన్

బనగానపల్లె, నవంబర్ 20, పల్లెవెలుగు బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అబ్దుల్ పైజ్ నామినేషన్ వేశారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,వైసీపీ యువజన





విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి, వైసిపి నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లతో కలిసి శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అబ్దుల్ పైజ్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి సుభాషినికి అందజేశారు. అంతకుముందు అబ్దుల్ పైజ్ నామినేషన్ కార్యక్రమానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ని ఇంటి వద్దనే పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ పైజ్ నామినేషన్ వేయకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణం అన్నారు. పోలీసులు నామినేషన్ కి వెళ్లే వైసిపి మద్దతుదారులను అడుగడుగున ఆంక్షలు విధించి పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు.మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి నామినేషన్ కు మాత్రం పోలీసులు రెడ్ కార్పెట్ పరిచి, వైసిపి నేతలను నామినేషన్ వేసేందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో తాము చేసిన అభివృద్ధే తమ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు.పోటీలో ఎవరున్నా మాకు ప్రజలు మద్దతు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఖైర్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పురాతన బావి పరిశుభ్రత .

రుద్రవరం. పల్లె వెలుగు : పవిత్రమైన కార్తీక మాసంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని సంకల్పంతో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శివాలయం ముందున్న



పురాతన బావి పరిశుభ్రత చేశారు. మండల పరిధిలోని చిన్నకంబలూరు గ్రామంలో ఎంతో పవిత్రమైన మహిమాన్వితమైన శివాలయం ఉంది. ఆలయం ముందు భాగంలో ఉన్నటువంటి అతి పురాతనమైన బావిలో సంవత్సరాల కాలం నుండి పూడిక పేరుకుపోయింది. గ్రామ పెద్దలు టిడిపి సీనియర్ నాయకులు జంగా పెద్ద పుల్లారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు జంగా వెంకటేశ్వర్ రెడ్డి జంగా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కూలీలతో బావిలో పూడిక తీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివునికి ఈ కార్తీకమాసం ఎంతో పరమ పవిత్రమైనదని అందువలన ఈ బావిలో గ్రామంలోని ప్రజలు ఎంతో నియమనిష్ఠలతో స్నానమాచరించి శివాలయ దర్శనం చేసుకుని దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకుంటారని తెలిపారు. సంవత్సరాలుగా పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు బావిలో పూడికతీత పనులు చేపట్టి బావిని పరిశుభ్రంగా చేసినందుకు జంగా పెద్ద పుల్లారెడ్డి కి టిడిపి నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యడవలి శ్రీనివాసులు యాదవ్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో వసతుల లేమి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 20 : బండి ఆత్మకూరు లోని ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు శుక్రవారం తహసీల్దార్ పద్మావతమ్మకు వినతిపత్రం అందజేశారు. బంకుల్లో తాగునీరు, మరుగుదొడ్లు, వాహనాలకు గాలి నింపే సదుపాయం, డిజిటల్ చెల్లింపుల సౌకర్యాలు అందుబాటులో లేవని, పెట్రోల్, డీజిల్ కొరతతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పూల వెంకట సుబ్బన్న, పాలుట్ల సురేష్ , పూల విజయకుమార్, దూదేకుల అహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.



24వ వార్డులో మూడు నెలలుగా పైపులైన్ లీకేజీ.. రోజూ వేల లీటర్ల తాగునీరు వృథా.

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. డివైఎఫ్ఐ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని 24వ వార్డు, సీపీఎం పార్టీ కార్యాలయం పరిసర ప్రాంతంలో గత మూడు నెలలుగా పైపులైన్ లీకేజీ సమస్యతో రోజూ వేల లీటర్ల తాగునీరు వృథాగా పోతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని రెండు ప్రాంతాల్లో పైపులైన్ లీకేజీ కారణంగా నిరంతరం నీరు వృథాగా రోడ్లపై ప్రవహిస్తోందని, దీనివల్ల స్థానిక ప్రజలు, అటుగా ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యపై అధికారులకు తెలిసినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం దారుణమన్నారు. ఒకవైపు ఎల్నినో ప్రభావంతో



వర్షాభావ పరిస్థితులు ఏర్పడి నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు నీటిని వృథా చేయవద్దని ముఖ్యమంత్రి,



మంత్రులు, అధికారులు ప్రజలకు సూచనలు చేస్తున్నారు. మరి నంద్యాల పట్టణంలో గత మూడు నెలలుగా వేల లీటర్ల నీరు వృథాగా పోతున్న విషయం మున్సిపల్ కమిషనర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత కలిగిన మున్సిపల్ అధికారులు కనీసం పైపులైన్ లీకేజీలను కూడా అరికట్టలేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి లీకేజీలకు శాశ్వత మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో 24వ వార్డు డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు దుర్గసాయి, చరణ్ రెడ్డి, రాజు, నిరంజన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం మోడల్ స్కూల్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి

రుద్రవరం.పల్లె వెలుగు : నంద్యాల జిల్లాలో గురు **ప్రాజెక్టు బృందంలోని విద్యార్థులు** బోధనేతర సిబ్బందికి పాఠశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక





రాజా స్కూల్ నందు శుక్రవారం నిర్వహించిన జాతీయ బాలల విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో రుద్రవరం పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు కన్సోలేషన్ బహుమతి సాధించారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఆర్-5 వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ అనే వినూత్న విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టును రూపొందించారు. వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం వంటి అంశాలపై రూపొందించిన ఈ ప్రాజెక్టును విద్యార్థులు చక్కగా ప్రదర్శించి ఈ బహుమతిని సాధించారు.

1. డి. శషిధర్2. జి. అభిషేక్3. డి. సంతోష్4. కె. మహీధర్

ప్రాజెక్టు రూపకల్పన, మార్గదర్శకత్వం

ఈ ప్రాజెక్టును శ్రీమతి తలారి సుప్రియ మేడం ఆధ్వర్యంలో, మార్గదర్శక ఉపాధ్యాయురాలిగా శ్రీమతి నజియా మునిసా బేగం (భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు) ప్రత్యేక మార్గదర్శకత్వం, సహకారంతో విద్యార్థులు విజయవంతంగా రూపొందించి ప్రదర్శించారు.

ఈ విజయానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఈరన్న సర్, లలిత మేడం, వృక్షశాస్త్ర ఉపాధ్యాయురాలు రజిని మేడం, వీర ప్రకాశ్ సర్ ప్రత్యేకంగా కృషి చేసి సహకరించారు.అలాగే విద్యార్థులను ప్రోత్సహించి, ప్రాజెక్టు విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ఉపాధ్యాయులందరికీ మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఉపాధ్యాయుల సమిష్టి కృషి, ప్రోత్సాహం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి విజయాలు సాధించేలా ప్రోత్సహిస్తామని వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభకు, మార్గదర్శక ఉపాధ్యాయుల కృషికి, సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు. ఈ విజయం పాఠశాల సమిష్టి కృషికి నిదర్శనం

నామినేషన్ల జోరు .. అభ్యర్థుల హుషారు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 20: ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఘట్టం శు





క్రవారం నాటికి చివరి రోజుకు చేరుకుంది. గ్రామాలలో సర్పంచ్లు అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు, వార్డు సభ్యులు తమ జోరును పెంచారు. ప్రారంభంలో నామినేషన్ల పర్వం మందకొండిగా సాగినప్పటికీ చివరి రోజు ఊపందుకుంది. బండి ఆత్మకూరు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు నామినేషన్ లు వేసేందుకు ఉత్సాహం కనపరిచారు. అభ్యర్థులు గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల ఒకటికి రెండుసార్లు తమ నామినేషన్లను పరిశీలించుకుని మరి పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. గెలుపు ఓటముల కు కీలకం వార్డు సభ్యులే కావడంతో, వారిని క్లస్టర్లకు తీసుకొని వచ్చి మరి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాయకులు వారితో నామినేషన్లను వేయించారు. పార్టీలకు రహితంగా ఈ ఎన్నికలు జరగబోతున్నప్పటికీ, తెలుగుదేశం, వైయస్సార్ పార్టీలకు చెందిన నాయకులు పోటీలు పడి నామినేషన్లను దాఖలు చేశారు. గత రెండు రోజులుగా 20 గ్రామ పంచాయతీ పరిధిలో 23 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవులకు, 224 మంది వార్డులకు తమ నామినేషన్ లను ఎన్నికల అధికారులకు సమర్పించుకున్నారు. ఈర్నపాడు క్లస్టర్ పరిధిలో ఈర్నెపాడు గ్రామపంచాయతీకి మూడు కడమల కాల్వ పంచాయతీకి రెండు వెంగల్రెడ్డిపేట గ్రామపంచాయతీకి ఐదు చొప్పున సర్పంచ్ పదవులకు పలువురు నామినేషన్లను వేశారు. సర్పంచి పదవులకు సంబంధించి ఏ కోడూరులో 11, బి కోడూరులో 8 ,బండి ఆత్మకూరులో 16 ,భోజనంలో ఐదు ,చిన్నదేవలాపురంలో తొమ్మిది, లింగాపురంలో 4, జి సి పాలెం లో 8 ,కాకనూరులో ఆరు, నారాయణపురంలో 9 , పర మటూరులో ఐదు ,పార్నపల్లెలో 6 ,పెద్దదేవలాపురంలో 10 , సంతజూ టూర్లో పది, రామాపురంలో 8 ,సింగవరంలో 10 , సోమాయాజుల పల్లెలో 8, ఎర్రగుంట్లలో 10 ,చొప్పున సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల అధికారి గాయత్రి పేర్కొన్నారు. 20 గ్రామ పంచాయతీలకు సంబంధించి మొత్తం 457 మంది సభ్యులు వార్డులకు నామినేషన్లను దాఖలు చేశారని పేర్కొన్నారు.

మెడికల్ రిప్రజెంటేటివ్స్ సమస్యలు పరిష్కరించాలి.

కనీస వేతనాలు, పీఎఫ్, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలి.
సీఐటీయూ ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడాలి.

ఆదోని (పల్లె వెలుగు): ప్రైవేట్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదోనిలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రైవేట్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆదోని రెవెన్యూ డివిజన్ సమావేశం జిల్లా నాయకులు శేషాద్రి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు, మెడికల్ రిప్స్ యూనియన్



రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, సీఐటీయూ కార్యదర్శి తిప్పన్న, సహాయ కార్యదర్శి లక్ష్మన్న, యూనియన్ జిల్లా నాయకులు బసవరాజు మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్, పెన్షన్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు.

అలాగే బోనస్, వారాంతపు సెలవులు, జాతీయ సెలవు దినాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలవెన్సులు, డీఏ, ప్రయాణ ఖర్చులు తదితర హక్కులను సాధించుకునేందుకు మెడికల్ రిప్రజెంటేటివ్స్ అందరూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐకమత్యమే ప్రధాన బలమని, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉద్యమించాలని నాయకులు సూచించారు. పాత కార్మిక చట్టాల అమలు కోసం డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ కన్వీనర్ వెంకటేష్‌తో పాటు సాబీర్, ఖాజా, మల్లేష్, మల్లికార్జున, నాగరాజు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి.

భూ రికార్డుల్లో తప్పులు, డేటా వ్యత్యాసాలకు తావులేకుండా చర్యలు.
రైతుల సందేహాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: జేసీ నూరుల్ ఖమర్.

ఆదోని (పల్లె వెలుగు): రీసర్వే ప్రక్రియను జేసీ.. గ్రౌండ్ ట్రూతింగ్, ఈ-కేవైసీ ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి పురోగతిని పరిశీలించారు. రైతులకు నోటీసుల



చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఆదోని మండలంలోని చిన్న పెండేకల్ గ్రామంలో శుక్రవారం రీసర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ (జీటీ) ప్రక్రియలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆదోని ఆర్డీఓ కె. అరుణ దేవి, తహసీల్దార్ ఏ. వేణుగోపాల్‌తో కలిసి గ్రామంలో పర్యటించిన జారీ, రీసర్వేకు సంబంధించిన అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామ రైతులతో జేసీ ముఖాముఖిగా మాట్లాడారు. ఈ-కేవైసీ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు, సందేహాలు, నోటీసుల జారీ తదితర అంశాలపై రైతుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సందేహాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

భూముల వివరాలు, సర్వే రికార్డులు, సంబంధిత డేటాను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పులు, పొరపాట్లు, వ్యత్యాసాలకు అవకాశం లేకుండా ఖచ్చితమైన డేటాను సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో రైతుల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు ప్రతి రైతుకు ఈ-కేవైసీ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.

నోటీసుల జారీ, తదుపరి చర్యలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని, రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జేసీ నూరుల్ ఖమర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె. అరుణ దేవి, తహసీల్దార్ ఏ. వేణుగోపాల్, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మహానంది మండలంలో 463 నామినేషన్లు

ప్రశాంత వాతావరణంలో ముగిసిన నామినేషన్లు







మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో 13 గ్రామపంచాయతీలకు మొత్తం 463 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో మహమ్మద్ మూడు రోజులకు దౌలా తెలిపారు. శుక్రవారం ఆయన వివరాల మేరకు.. మండలంలోని రెండవ విడత సర్పంచ్ స్థానాలకు 106, వార్డు సభ్యులకు 357 నామినేషన్లు వచ్చాయన్నారు. మొత్తం కలిపి 463 నామినేషన్లు వచ్చాయని పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ప్రారంభంలో నామినేషన్ల పర్వం మందకొండిగా సాగినప్పటికీ మిగిలిన రెండు రోజులు ఊపందుకుంది.మండలంలోని 13 గ్రామ పంచాయతీల వివిధ పార్టీలకు చెందిన నాయకులు నామినేషన్ లు వేసేందుకు ఉత్సాహం కనపరిచారు. అభ్యర్థులు ఒకటికి రెండుసార్లు తమ నామినేషన్లను పరిశీలించుకుని మరి పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. గెలుపు ఓటముల కు కీలకం వార్డు సభ్యులే కావడంతో, వారిని క్లస్టర్లకు తీసుకొని వచ్చి మరి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాయకులు వారితో నామినేషన్లను వేయించారు.ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల పర్వం ముగిసింది.

ట్రాక్టర్ ఢీకొని ఇద్దరికీ గాయాలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరంలో శుక్రవారం ట్రాక్టర్ డీ కొనడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. గ్రామస్తుల వివరాల మేరకు రుద్రవరంలోని పడమటి వీధికి చెందిన లక్ష్మయ్య, అబ్దుల్లా అనే ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై నిలిచి ఉండగా ట్రాక్టర్ ను డ్రైవర్ రివర్స్ చేస్తుండగా వెనకవైపు ఢీ కొట్టడంతో ఇద్దరికీ గాయాలు అయ్యాయన్నారు. ఇద్దరిని రుద్రవరం 108 వాహనంలో ప్రధమ చికిత్స చేసి అనంతరము మెరుగైనచికిత్స నిమిత్తం ఆళ్లగడ్డలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

రంగసముద్రంలో టీడీపీ సర్పంచ్ అభ్యర్థి దివ్యకు మద్దతుగా ఎం పీ పీ పెట్లు కుమారి ఇంటింటి ప్రచారం



పోరుమామిళ్ల, నవంబర్ 20(పల్లె వెలుగు): వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి దాసరిపల్లె దివ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు చెరుకూరి రవినాయుడు, చెరుకూరి చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో ఈ ప్రచారం కొనసాగింది.ఈ సందర్భంగా పోరుమామిళ్ల,(ఎం పీ పీ) పెట్లు కుమారి రహమత్ నగర్, గిరినగర్, టీచర్స్ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి దాసరిపల్లె దివ్యకు మద్దతుగా ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారాల బాధ్యత సిబ్బందిదే

మహానంది, పల్లె వెలుగు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారాల బాధ్యత



సిబ్బందిదేనని పరిష్కార వేదిక చైర్మన్ మధు కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మహానందిలోని విద్యుత్ ఉపకేంద్రంలో మహానంది, నంద్యాల వెలుగోడు, బండి ఆత్మకూరు,గడివేముల పలు మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల కోసం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతులు ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా పొలాల పైన విద్యుత్ తీగలు ప్రమాదకర స్థాయిలో ఉన్నాయని వాటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇటీవల కొందరు రైతులు ప్రాణాలు కూడా కోల్పోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ..విద్యుత్ సమస్యలు ఏమున్నా వేగవంతంగా పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను ఆన్లైన్,పోస్టు ద్వారా కానీ 9440812154 నెంబర్ కి వాట్సాప్ ద్వారా తమ సమస్యలను తెలపవచ్చు అన్నారు. విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే అధికారికి, సిబ్బందికి నోటీసులు పంపి వివరణ కోరుతామన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సభ్యులు జయ కృష్ణారెడ్డి, స్వతంత్ర సభ్యురాలు విజయలక్ష్మి, జిల్లా ఎస్ఈ శ్రీనివాసరెడ్డి,ఈఈ సురేంద్ర, ఏడీవో సుబ్రహ్మణ్యం, ఏఈ ప్రభాకర్ రెడ్డి, విద్యుత్ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కృష్ణునిపాలెం సర్పంచ్ కూటమి అభ్యర్థిగా అంకంరెడ్డి రామన్నదొర నామినేషన్

కృష్ణునిపాలెం లో ఎన్నికల సందడి...పది వార్డులకు కూడా కూటమి అభ్యర్థుల నామినేషన్లు

గోకవరం, నవంబర్ 20 తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కూటమి తరఫున అంకంరెడ్డి రామన్నదొర నామినేషన్ దాఖలు చేశారు.



టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గోకవరం జడ్పీటీసీ కన్నబాబు మద్దతుతో భారీ జనసందోహం మధ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అదేవిధంగా గ్రామంలోని పది వార్డులకు సంబంధించిన కూటమి అభ్యర్థులు కూడా తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు మాట్లాడుతూ కృష్ణునిపాలెం గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించడం, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు అందించడం, కొండపోడు భూములకు పట్టాలు ఇప్పించడం వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకొని పనిచేస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని కన్నబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com